వైఎస్సార్ సీపీకి మాత్రమే ఓటు అడిగే హక్కు

- ప్రజాసంక్షేమ సారథి జగనన్నకే మళ్లీ పట్టం కట్టనున్న ప్రజలు
- జగనన్న పాలనలోనే ప్రజాసంక్షేమం, అభివృద్ధి సాధ్యం
- రాష్ట్రంలోనే ఆదర్శ నగరంగా తిరుపతిని తీర్చిదిద్దా
- ఆదరించి ఓట్లు వేయండి.. ఐదేళ్లు సేవకుడిలా పనిచేస్తా
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్



భారీ జనసమూహంతో ఎన్నికల ప్రచారం

తిరుపతి మంగళం: ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అందించి ఓటు అడిగే హక్కును వైఎస్సార్ సీపీ నాయకులకు కలిగించారని ఆ పార్టీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ తెలిపారు. కేవలం అర్హతే ప్రామాణికంగా ప్రతి పేదవాడికి రూ. 2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు లబ్ధి చేకూర్చిన గొప్ప నాయకుడు, ప్రజాసంక్షేమ సారథి జగనన్నకే మళ్లీ ప్రజలంతా పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. తిరుపతి 18, 19, 20, 21, 22వ డివిజన్లలో శనివారం భూమన అభినయ్ వేలాది మందితో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగనన్నకు జేజేలు పలుకుతూ అభినయ్‌పై పూలవర్షం కురిపిస్తూ హారతులతో స్థానిక ప్రజలు నీరాజనం పలికారు. గత పాలకులు ఎవ్వరికీ సాధ్యం కానివిధంగా తిరుపతిని అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన తర్వాతే నగర ప్రజల వద్దకు వచ్చి ధైర్యంగా ఓట్లు అడుగుతున్నానని అభినయ్ చెప్పారు. టీడీపీ, జనసేన కూటమి నాయకులు గతంలో తాము ఈ అభివృద్ధి చేశామని చెప్పుకునే ధైర్యం, దమ్ము ఉందా అని ప్రశ్నించారు. తిరుపతిలో తాను చేసిన అభివృద్ధిని చూసి తనకు ఓట్లు వేసి గెలిపించాలని స్థానిక ప్రజలకు అభ్యర్థించారు. జగనన్న పాలనలోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమైందని స్పష్టం చేశారు. నలభయ్యేళ్లుగా పాలకులంతా తిరుపతి అభివృద్ధిని విస్మరించారని, అయితే తాను రాష్ట్రంలోనే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దానని సగర్వంగా తెలిపారు. తిరుపతిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతోపాటు తిరుపతిలోని యువతకు ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పించి వారికి బంగారు భవిష్యత్తును ఇవ్వాలన్నదే తన లక్ష్యమన్నారు. తిరుపతి ప్రజలంతా తనను ఆదరించి ఓట్లు వేసి గెలిపిస్తే ఐదేళ్లపాటు మీ సేవకుడిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. వైఎస్సార్ సీపీ నాయకులు శేఖర్‌రెడ్డి, అనీల్, మబ్బు నాదమునిరెడ్డి, అనిల్‌రాయల్, బ్రహ్మానందరెడ్డి, మాకం చంద్ర, పడమటి కుమార్, తిమ్మారెడ్డి, మనోహర్‌రెడ్డి, దేవదానం, రమేష్‌రెడ్డి, మల్లం రవిచంద్ర, సోమశేఖర్‌రెడ్డి, కుమార్‌స్వామి పాల్గొన్నారు.



అభినయ్‌తో సెల్ఫీలు దిగుతున్న స్థానిక ప్రజలు



ఎన్నికల ప్రచారంలో అవ్వతో మాట్లాడుతున్న భూమన అభినయ్



అభినయ్‌కు హారతులు పడుతున్న మహిళలు



కారుపై నుంచి ప్రజలకు అభివాదం



డ్యాన్సులు చేస్తున్న మహిళలు

క్లుప్తంగా

మతోన్మాద బీజేపీ నుంచి దేశాన్ని కాపాడుకుందాం



రోడ్ షో చేపడుతున్న సీపీఐ నేతలు

తిరుపతి కల్చరల్: అధికారం చేపట్టినప్పటి నుంచి మత ప్రాతిపదికన ప్రజలను రెచ్చగొడుతూ ప్రజల్లో అనైక్యత పెంపొందిస్తున్న మతోన్మాది బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించి దేశాన్ని కాపాడుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తెలిపారు. ఇండియా కూటమి తరపున సీపీఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మురళిని గెలిపించాలని కోరుతూ తిరుపతిలో శనివారం రోడ్ షో నిర్వహించారు. బాలాజీ కాలనీ నుంచి పాత మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వరకు ఈ రోడ్ షో సాగింది. రానున్న ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించి దేశాన్ని కాపాడుకునేందుకు 28 రాజకీయ పార్టీలు ఇండియా కూటమిగా ఏర్పడిందన్నారు. సీపీఐ రాష్ట్ర నేత హరినాథరెడ్డి, జిల్లా నేతలు, ఏఐఎస్ఎఫ్ నేతలు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

టిప్పుసుల్తాన్ పుస్తకావిష్కరణ

తిరుపతి కల్చరల్: నవభారత్ సేవా సమాజ్ సంస్థ ఆధ్వర్యంలో పెద్దకాపు వీధిలోని ఎన్‌ఎస్ఎస్ శిక్షణా కేంద్రంలో సీనియర్ జర్నలిస్టు సయ్యద్ నసీర్ అహ్మద్ రచించిన టైగర్ ఆఫ్ మైసూర్ టిప్పుసుల్తాన్ పుస్తకాన్ని శనివారం ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి ఎండీ.రహమతుల్లా షరీఫ్ ఆవిష్కరించారు. సమన్వయకర్త సురేఖ, శిక్షకురాలు లావణ్య మాట్లాడుతూ టైగర్ ఆఫ్ మైసూర్ టిప్పుసుల్తాన్ పుస్తకాన్ని తిరుపతిలోని వివిధ గ్రంథాలయాల్లో ఉంచుతున్నామని తెలిపారు. ఎన్‌ఎస్ఎస్ సంస్థ సిబ్బంది సుమలత, జావీద్, నీలావతి, కళావాణి, సమీనా, షర్మిలాభాను, సాజిదా పాల్గొన్నారు.

రౌడీయిజం చేసేందుకు ఆరణి కుట్ర



మాట్లాడుతున్న రుద్రరాజు శ్రీదేవి

తిరుపతి కల్చరల్: ప్రశాంతమైన ఆధ్యాత్మిక తిరుపతి నగరంలో గతంలో ఎన్నడూ లేని విధంగా రౌడీలను ఉసిగొల్పి ఎన్నికల్లో అల్లర్లు సృష్టించేందుకు జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కుట్ర చేస్తున్నారని వైఎస్సార్ సీపీ మహిళా నేత, కార్పొరేషన్ కో–ఆప్షన్ సభ్యురాలు రుద్రరాజు శ్రీదేవి విమర్శించారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఆమె మాట్లాడారు. నాలుగు నెలలుగా కొత్త ఆధార్ కార్డులు తీసుకుని తిరుపతిలో కొందరు తిష్ట వేసినట్లు సమాచారం ఉందన్నారు. వీరు బయట తిరిగేటప్పుడు మారణాయుధాలు కలిగి ఉన్నారని, వీరంతా గుర్తు తెలియని కొత్త ముఖాలని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. చిత్తూరు ప్రజల ఆదరణ కోల్పోయిన ఆరణి తిరుపతికి వలస వచ్చి ఇక్కడ ప్రజలను వంచించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. చిత్తూరు, ఏలూరు, బెంగళూరు తదితర ప్రాంతాలకు చెందిన అనేక మందిని తిరుపతికి దిగుమతి చేసి ఇక్కడ తిష్ట వేయించారని తెలిపారు. ఎన్నికల అధికారులు, పోలీసు అధికారులు పటిష్ట చర్యలు చేపట్టి రౌడీమూకలను నగరం నుంచి తరిమికొట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్ దూది కుమారి, శైలజ పాల్గొన్నారు.

ఎస్‌జీఎస్ కళాశాల విద్యార్థికి అరుదైన గౌరవం



దినేష్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్

తిరుపతి సిటీ: ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాలలో బీఎస్సీ మూడో సంవత్సరం చదువుతున్న ఎన్‌సీసీ ఎయిర్‌వింగ్‌కు చెందిన ఎల్.దినేష్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఆయన ఈ ఏడాది జరిగిన రిపబ్లిక్‌డే క్యాంప్ సాంస్కృతిక కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచినందుకు డీజీ ఎన్‌సీసీ కమెండేషన్ కార్డ్‌ను అందుకున్నారు. ఈ నెల ఒకటిన సికింద్రాబాద్‌లోని ఎన్‌సీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో లెఫ్టినెంట్ జనరల్ గుర్బీర్‌పల్ సింగ్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. శనివారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ డి.చంద్రకేశవులు, ఎన్‌సీసీ అధికారి పి.హరీష్‌రెడ్డి ప్రత్యేకంగా దినేష్‌ను అభినందించారు.

అమ్మవారి సేవలో కేంద్ర మంత్రి



చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే శనివారం దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు, బీజేపీ నాయకులు స్వాగతం పలికారు. బీజేపీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గుండాల గోపినాథ్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రిని సత్కరించారు. బీజేపీ నాయకులు కుప్పాల గిరిధర్ కుమార్, ప్రభాకర్, దీపక్, హేమంత్, మణి పాల్గొన్నారు.

మేమంతా భూమన సైనికులం



ఓ ప్రైవేట్ హోటల్లో విలేకరులతో మాట్లాడుతున్న మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ

- మమ్మల్ని కొనడం ఎవరి తరం కాదు
- మీలా పదవుల కోసం ఊసరవెల్లి రాజకీయాలు చేయం
- మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ

తిరుపతి తుడా: రాజకీయంగా, సామాజికంగా మాకు ఎనలేని గౌరవం లభించిందని, తన కుటుంబ సభ్యులుగా కాపు కాస్తున్న భూమన కుటుంబానికి తామంతా సైనికులుగా ఉంటామని నగర మేయర్ డాక్టర్ శిరీష స్పష్టం చేశారు. ఓ ప్రైవేట్ హోటల్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ తోపాటు వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ శిరీష మాట్లాడుతూ సాధారణ కార్యకర్తలుగా ఉన్న వ్యక్తులను కార్పొరేటర్లుగా గెలిపించి ఉన్నత స్థానాన్ని కల్పించారన్నారు. వైద్యురాలైన తనను తిరుపతి నగరపాలక సంస్థకు తొలి మేయర్‌గా అవకాశం కల్పించిన గొప్ప వ్యక్తులు భూమన కరుణాకరరెడ్డి, భూమన అభినయ్ అన్నారు. కార్పొరేటర్లలో 60 శాతానికి పైగా బీసీలకు, అందులో అత్యధిక మహిళలకు అవకాశం ఇచ్చిన ఘనత భూమన కుటుంబానికే దక్కుతుందన్నారు. అయితే ఎన్నికలు రావడంతో ప్రజాసేవకు పనికిరాడని తమ పార్టీ వదులుకున్న చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కూటమికి అభ్యర్థిగా మారడం సిగ్గుచేటన్నారు. ఆ వ్యక్తి తిరుపతిలోకి ప్రవేశించి దౌర్జన్యాలకు, ప్రలోభాలకు దిగి కొత్త సంస్కృతిని తీసుకొచ్చారన్నారు. తమ పార్టీ కార్పొరేటర్లు ఎవ్వరూ ప్రలోభాలాకు లొంగే వ్యక్తులు కాదని ఆమె స్పష్టం చేశారు. ఎన్నికల్లో అభినయ్ గెలుపులో కార్పొరేటర్లు ప్రధాన భూమిక పోషిస్తారని ఆమె స్పష్టం చేశారు. డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ మాట్లాడుతూ రాజకీయ పదవుల కోసం ఆరణి శ్రీనివాసులులా తమ కార్పొరేటర్లు పార్టీలు మారే వ్యక్తులు కాదన్నారు. టీడీపీ, పీఆర్‌పీ, వైఎస్సార్ సీపీ, ఇప్పుడు జనసేన కండువా కప్పుకున్న ఆరణి శ్రీనివాసులు ఊసరవెల్లితో సమానమన్నారు. అనంతరం ఎస్‌కే బాబు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు అంటే సంతలో పశువులు కాదని, ప్రలోభాలకు లొంగి పార్టీ మారే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కేతం జయచంద్రారెడ్డి మాట్లాడుతూ కూటమిలోని నాయకులను ఒక్కతాటిపైకి తెచ్చుకోలేని ఆరణి శ్రీనివాసులు వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లను కొనలేడన్నారు. ఎన్ని ప్రలోభాలు పెట్టినా లొంగే ప్రసక్తే లేదని వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు ముక్తకంఠంతో చెప్పారు. ఆరణి శ్రీనివాసులును తిరుపతి నుంచి తరిమికొడతామన్నారు. కార్పొరేటర్లు, కో–ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బలిజలను వంచించిన బాబు, పవన్



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నేత, బలిజ జేఏసీ కన్వీనర్ నీలం బాలాజీ

తిరుపతి కల్చరల్: టీడీపీ, జనసేన పార్టీల కోసం ప్రజా క్షేత్రంలో నిరంతరం శ్రమించిన తిరుపతి బలిజ నేతలను విస్మరించి స్వార్థ రాజకీయాల కోసం వలస వచ్చిన ఆరణి శ్రీనివాసులుకు ఎమ్మెల్యే సీటు కేటాయించి బలిజలను వంచించారని వైఎస్సార్ సీపీ నేత, బలిజ జేఏసీ కన్వీనర్ నీలం బాలాజీ తెలిపారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. టీడీపీ హయాంలో బలిజల ఓట్లను దండుకొని అధికారం చేపట్టిన చంద్రబాబు నాయుడు వారినే అణచి వేశారన్నారు. కాపు, బలిజల కోసమే జనసేన పార్టీ స్థాపన అని చెప్పిన పవన్ కల్యాణ్ ప్యాకేజీల కోసం టీడీపీతో కుమ్మక్కై కాపు, బలిజలను దగా చేశారని విమర్శించారు. కాపు, బలిజ నేతలపై తప్పుడు కేసులు బనాయించిన చరిత్ర చంద్రబాబుకే దక్కిందన్నారు. ప్రస్తుతం ఎన్నికల నేపథ్యంలో కూటమిలో కేవలం ఆరుగురు బలిజలకు ఎమ్మెల్యే సీట్లు, ఇద్దరికి ఎంపీ సీట్లు విదిల్చి వివక్ష చూపడం దుర్మార్గమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కాపు, బలిజల సంక్షేమానికి కృషి చేశారని స్పష్టం చేశారు. కాపు, బలిజ నేతలపై బాబు పెట్టిన తప్పుడు కేసులను సైతం ఎత్తివేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాపు, బలిజలకు 31 ఎమ్మెల్యే సీట్లు, 6 ఎంపీ సీట్లు కేటాయించి వారికి చట్టసభల్లో అవకాశాలు కల్పించారన్నారు. స్థానిక బలిజ నేతల విజ్ఞప్తితో తిరుపతిలోని బలిజ భవనం పరిరక్షణకు ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తక్షణ చర్యలు తీసుకున్నారని తెలిపారు. తిరుపతిలోని యావత్ బలిజలు ఆత్మ పరిశీలన చేసుకొని వంచించిన కూటమికి గుణపాఠం చెప్పాలని, వైఎస్సార్ సీపీ గెలుపులో భాగస్వామ్యం కావాలని కోరారు. టౌన్ బ్యాంక్ డైరెక్టర్లు అనిల్ రాయల్, వెంకటేష్ రాయల్, ఖాదీ శాఖ డైరెక్టర్ దుద్దేల బాబు, నేతలు ద్వారకనాథ్, భాస్కర్, వెంకటముని రాయల్, సాయిప్రకాష్, మనుబోలు మధు సురేష్ రాయల్ పాల్గొన్నారు.

కర్రసాముతో స్వీయ రక్షణ

తిరుపతి కల్చరల్: అత్యంత ప్రాచీన కళలలో ఒకటైన కర్రసాము ప్రతి ఒక్కరి స్వీయ రక్షణకు, శారీరక ఆరోగ్యాన్ని దోహదపడుతుందని వేమన విజ్ఞాన కేంద్రం కార్యదర్శి మల్లారపు నాగార్జున తెలిపారు. వేమన విజ్ఞాన కేంద్రం, లిటిల్ ఏంజెల్స్ స్కూల్ ఆధ్వర్యంలో నెల రోజుల కర్రసాము ఉచిత శిక్షణా కార్యక్రమం శనివారం వేమన విజ్ఞాన కేంద్రంలో ప్రారంభించారు. మాస్టర్ మునిరాజు, నిర్వాహకులు ఎస్.లక్ష్మిపద్మజ, నడ్డినారాయణ, గురునాథం పాల్గొన్నారు.

అవినీతి అక్రమాలకు తావులేని పాలన



భారీ జన సందోహం నడుమ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అభివాదం



యువతతో కలసి భారీ బైక్ ర్యాలీ

- సీఎం జగనన్నకే సాధ్యం..
- సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే ..
- మంచి చేశాం కాబట్టే.. ధైర్యంగా ఓటు అడుగుతున్నాం..
- తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: అవినీతి, అక్రమాలకు తావులేని పాలన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమైందని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ పాలనలో చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని, మంచి చేశాం కాబట్టే ధైర్యంగా ఓటు అడుగుతున్నామని స్పష్టం చేశారు. శనివారం తిరుపతి రూరల్ మండలం పాడిపేట, అవిలాల పంచాయతీల్లో మన ఊరికి–మన మోహిత్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గడప గడపలో పర్యటిస్తూ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. ప్రతి ఇంటా మహిళలు హారతులు పట్టారు. గుమ్మడికాయలు, కొబ్బరి కాయలు కొట్టి దిష్టి తీశారు. టపాకాయల మోతతో పంచాయతీలు దద్దరిల్లాయి. భారీ పూలమాలలతో పార్టీ శ్రేణులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఘనంగా సత్కరించాయి. బైక్ ర్యాలీలో యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి బైక్ నడుపుతూ యువతలో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం ఈ రెండు పంచాయతీలలో బహిరంగ సభల ద్వారా ప్రజలను ఉద్దేశించి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రసంగించారు. పాడిపేట పంచాయతీలో పాడిపేట, వినాయక నగర్, శేషాద్రినగర్‌లలో పర్యటించారు. అవిలాల పంచాయతీలో ప్రతీ వీధిలో పర్యటించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి నెలా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ.. ప్రతి ఇంటా పండుగ వాతావరణం కల్పిస్తున్నారని తెలిపారు. ఆయన్ను ఒంటరిగా ఎదుర్కొనే సత్తాలేక ప్రతిపక్షాలు కూటమిగా ఏర్పడ్డాయని ఆరోపించారు. 14 సంవత్సరాల పాలనలో రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు ప్రజలకు మంచి చేయలేదని విమర్శించారు. 2014 ఎన్నికల్లో మోసగించిన క్రమంలో ప్రజలు ఆయన్ను నమ్మి ఓటు వేసే పరిస్థితిలో లేరని ఆరోపించారు. వైఎస్ కుటుంబంతో తమకు మూడు తరాల విడదీయరాని అనుబంధం ఉందన్నారు. సీఎం జగన్ స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని మోహిత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను అఖండ మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. బ్యాలెట్ నంబర్ –1 వరుసలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. టీడీపీ నాయకురాలు రెడ్డమ్మ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు.

అభివృద్ధి పరుగులు

పాడిపేట పంచాయతీలో 9,850 మందికి రూ.35 కోట్ల సంక్షేమ నిధులు అందజేశామన్నారు. ఇందులో 876 మందికి అత్యధికంగా రూ.9.51 కోట్ల వైఎస్సార్ పెన్షన్ కానుక అందించామన్నారు. మొత్తం 52 పనులకు రూ.6.70 కోట్లుతో మౌలిక వసతులు కల్పించామన్నారు.

క్లుప్తంగా

అమ్మవారి సేవలో కేంద్ర మంత్రి



చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే శనివారం దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లను చేశారు. ముందుగా ఆలయ ధ్వజస్తంభం వద్ద మొక్కుకుని అమ్మవారి మూలమూర్తిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ఆలయ ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలుకగా అధికారులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ వెలుపల బీజేపీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గుండాల గోపినాథ్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రిని సత్కరించి, స్వామి, అమ్మవార్ల చిత్రపటాన్ని బహూకరించారు. కుప్పాల గిరిధర్ కుమార్, ప్రభాకర్, దీపక్, హేమంత్, మణి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాద స్థలం పరిశీలన



విద్యుత్ ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్ఈ కృష్ణారెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిన్న రెడ్డెప్ప

రామచంద్రాపురం: మండంలోని తాటిమాకుల కండ్రిగ గ్రామంలో విద్యుత్ షాక్‌తో మహేష్ బాబు అనే రైతు మృతి చెందిన సంఘటన స్థలాన్ని విద్యుత్ శాఖ అధికారులు సందర్శించారు. ఎస్ఈ కృష్ణారెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిన్న రెడ్డెప్ప శనివారం ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. విద్యుత్ షాక్‌తో మృతి చెందిన మహేష్‌బాబు కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు శాఖపరమైన చర్యలు చేపడుతామన్నారు. ప్రమాదానికి సంబంధించిన నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు. ఏఈ రామ్మూర్తి, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గాలీవాన బీభత్సం



ఇంటి పైకప్పుపై పడ్డ చెట్ల కొమ్మలు

పాకాల: మండలంలోని మొగరాల పంచాయతీలో గాలీవాన బీభత్సం సృష్టించింది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు విపరీతమైన గాలులు వీయడంతో పెద్దహరిజనవాడలో 3 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. అలాగే విద్యుత్ తీగలు ఇళ్లపై పడిపోవడంలో స్థానికులు ఆందోళన చెందారు. అలాగే చెట్టు కొమ్మలు విరిగి ఇంటి పైకప్పుపై పడ్డాయి. అనంతరం స్థానిక గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టారు. పలు చోట్ల గాలీవానకు మామిడి కాయలు కూడా నేల రాలాయి. సంబంధిత అధికారులు స్పందించి నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు.

ఆర్‌సీపురంలో..

రామచంద్రాపురం: మండల వ్యాప్తంగా హోరు గాలితో కూడిన వర్షం కురవడంతో శనివారం నడవలూరు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. పెనుగాలులకు నాగూర్ కాలనీ సమీపంలో నడవలూరు సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో ఆ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. సరఫరాను పునరుద్ధరించేందుకు అధికారులు యంత్రాల సహాయంతో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు.

బంగారు తిరుచ్చిపై కల్యాణ వెంకన్న



తిరుచ్చిపై ఊరేగుతున్న కల్యాణ వెంకన్న

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారు శనివారం సాయంత్రం బంగారు తిరుచ్చిపై భక్తులకు దర్శనమిచ్చారు. వారపు ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్య కైంకర్యాలను నిర్వహించారు. అనంతరం స్వామివారికి అభిషేక సేవను నిర్వహించి వజ్రవైఢూర్యాలు, మరకత మాణిక్యాలతో శోభాయమానంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. తదుపరి స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లను కల్యాణ మండపానికి వేంచేపు చేసి వైఖానస ఆగమోక్తంగా కల్యాణోత్సవాన్ని కనుల పండుగా నిర్వహించారు. ఆలయ సూపరింటెండెంట్ వెంకటస్వామి, ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

పాకాల: సామిరెడ్డిపల్లి వద్ద అక్రమంగా మద్యం బాటిళ్లు కలిగి ఉన్న ఓ వ్యక్తిని తిరుపతి ఎస్ఈబీ ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం ఎస్ఈబీ అధికారులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని అడుసుపల్లికి చెందిన వ్యక్తి 33 మద్యం సీసాలు కలిగి ఉండడంతో మద్యం సీసాలను, నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లుగా పేర్కొన్నారు.



భారీ జనసందోహం నడుమ అభివాదం చేస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



యువతతో కలసి భారీ బైక్ ర్యాలీ

అవినీతి అక్రమాలకు తావులేని పాలన

- సీఎం జగనన్నకే సాధ్యం..
- సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే ..
- మంచి చేశాం కాబట్టే.. ధైర్యంగా ఓటు అడుగుతున్నాం..
- తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: అవినీతి, అక్రమాలకు తావులేని పాలన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమైందని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్ సీపీ పాలనలో చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని, మంచి చేశాం కాబట్టే ధైర్యంగా ఓటు అడుగుతున్నామని స్పష్టం చేశారు. శనివారం తిరుపతి రూరల్ మండలం పాడిపేట, అవిలాల పంచాయతీల్లో మన ఊరికి–మన మోహిత్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గడప గడపలో పర్యటిస్తూ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. ప్రతి ఇంటా మహిళలు హారతులు పట్టారు. గుమ్మడికాయలు, కొబ్బరి కాయలు కొట్టి దిష్టి తీశారు. టపాకాయల మోతతో పంచాయతీలు దద్దరిల్లాయి. భారీ పూలమాలలతో పార్టీ శ్రేణులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఘనంగా సత్కరించాయి. బైక్ ర్యాలీలో యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి బైక్ నడుపుతూ యువతలో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం ఈ రెండు పంచాయతీలలో బహిరంగ సభల ద్వారా ప్రజలను ఉద్దేశించి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రసంగించారు. పాడిపేట పంచాయతీలో పాడిపేట, వినాయక నగర్, శేషాద్రినగర్‌లలో పర్యటించారు. అవిలాల పంచాయతీలో ప్రతీ వీధిలో పర్యటించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి నెలా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ.. ప్రతి ఇంటా పండుగ వాతావరణం కల్పిస్తున్నారని తెలిపారు. ఆయన్ను ఒంటరిగా ఎదుర్కొనే సత్తాలేక ప్రతిపక్షాలు కూటమిగా ఏర్పడ్డాయని ఆరోపించారు. 14 సంవత్సరాల పాలనలో రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు ప్రజలకు మంచి చేయలేదని విమర్శించారు. 2014 ఎన్నికల్లో మోసగించిన క్రమంలో ప్రజలు ఆయన్ను నమ్మి ఓటు వేసే పరిస్థితిలో లేరని ఆరోపించారు. వైఎస్ కుటుంబంతో తమకు మూడు తరాల విడదీయరాని అనుబంధం ఉందన్నారు. సీఎం జగన్ స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని మోహిత్‌రెడ్డి స్పష్టం చేశారు. చంద్రగిరి ప్రజలతో కుటుంబంలా పెనవేసుకున్న మా అనుబంధాన్ని ఏ ప్రతిపక్షం విడదీయలేదని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను అఖండ మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విన్నవించారు. బ్యాలెట్ నంబర్ -1 వరుసలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. టీడీపీ నాయకురాలు రెడ్డమ్మ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సీపీలో చేరారు.

అభివృద్ధి పరుగులు

పాడిపేట పంచాయతీలో 9,850 మందికి రూ.35 కోట్ల సంక్షేమ నిధులు అందజేశామన్నారు. ఇందులో 876 మందికి అత్యధికంగా రూ.9.51 కోట్ల వైఎస్ఆర్ పెన్షన్ కానుక అందించామన్నారు. మొత్తం 52 పనులకు రూ.6.70 కోట్లు ఖర్చు చేసి పంచాయతీలో మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. అవిలాల పంచాయతీలో 3,486 మందికి రూ.12.57 కోట్ల సంక్షేమ నిధులు పంపిణీ చేయగా, ఇందులో 267 మందికి వైఎస్ఆర్ పెన్షన్ కానుకగా రూ.2.83 కోట్లు అందజేశామని వివరించారు. అభివృద్ధి పనుల్లో రూ.17.58 కోట్లతో 158 పనులు చేపట్టామని వెల్లడించారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సర్పంచ్ ధనముని, ఉప సర్పంచ్ పెరుమాళ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ తిరుమలయ్య, డివిజన్ అధ్యక్షుడు హేమాద్రి, వార్డు మెంబర్ ఈశ్వర్‌రెడ్డి, పార్టీ పంచాయతీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, సచివాలయం కన్వీనర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



సభకు హాజరైన మహిళలు



పాడిపేట బహిరంగ సభలో మాట్లాడుతున్న వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



పార్టీ రంగుల గజమాలతో సత్కారం

హారతులిస్తూ.. ఆత్మీయత పంచుతూ..



మహిళలకు పథకాలు వివరిస్తూ..



వైఎస్ఆర్ సీపీలో చేరినవారితో హర్షిత్‌రెడ్డి

భాకరాపేట: పల్లెల్లో పర్యటిస్తూ.. కనిపించిన ప్రతి ఒక్కరినీ పలుకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి అక్కడి జనం ఆత్మీయతను పంచారు. ప్రతి ఇంటా హారతులు పట్టి స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. చిన్నగొట్టిగల్లు మండల పరిధిలో శనివారం చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన తర్వాత ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ సారథి జగనన్నకు మరోసారి పట్టం కట్టాలని, అందుకు తన అన్నయ్య మోహిత్‌రెడ్డిని చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును స్థానిక ప్రజలకు గుర్తు చేశారు.

హర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు

పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధి, జగనన్న ఇచ్చిన సంక్షేమం గురించి హర్షిత్‌రెడ్డి వివరిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపారు. గ్రామాల్లో రాజకీయ కక్షలకు అవకాశం లేకుండా అందరినీ సమానంగా చూసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి తీరుపై స్థానికంగా హర్షం వ్యక్తమైంది. చిన్నగొట్టిగల్లు మండలం చిట్టేచర్ల పంచాయతీలో పలువురు నేతలు టీడీపీ, జనసేన నుంచి వైఎస్ఆర్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో రెడ్డెప్ప, వెంకటరమణ, సిద్ధయ్య, లక్ష్మీపతి, నరేష్ , శివకుమార్, చంద్ర, శంకర, లక్ష్మయ్య ఉన్నారు.

మోహిత్‌తోనే అభివృద్ధి

తిరుపతి మంగళం: ప్రజాసంక్షేమమే పరమావధిగా నిరంతరం శ్రమిస్తున్న తుడా చైర్మన్, చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని మంగళంలో శనివారం ప్రచారం నిర్వహించారు. మంగళంలోని రణధీర్‌పురం, సప్తగిరినగర్, మంగళం, తిరుమలనగర్ గ్రామ పంచాయతీల ఇన్‌చార్జ్‌లు లక్ష్మీనారాయణ, అశోక్‌రెడ్డి, చిలమంద హరికృష్ణ, గుండ్రాజు శివశంకర్‌రాజు వైఎస్ఆర్ సీపీని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఉపసర్పంచ్‌లు మల్లెమొగ్గల ఉమాపతి, బైరెడ్డి రమేష్, తిరుమల ప్రసాద్‌బాబు, రజాక్, మహ్మద్‌కాసీమ్‌బాషా, తిరుమల రమేష్, ఎంపీటీసీ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



రణధీర్‌పురం పంచాయతీలో ఎన్నికల ప్రచారం

చంద్రగిరి కోటపై మరోసారి వైఎస్ఆర్ సీపీ జెండా



సాయినగర్‌లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న చెవిరెడ్డి లక్ష్మి, సర్పంచ్ డీవీ రమణ

– సాయినగర్ పంచాయతీలో చెవిరెడ్డి లక్ష్మి ప్రచారం

తిరుపతి రూరల్: సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లగా రాష్ట్రంలో ప్రజా పాలన చేసిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు చంద్రగిరి కోటపై మరోసారి వైఎస్ఆర్ సీపీ జెండా ఎగరడం ఖాయమని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి తెలిపారు. కష్టంలో ఆదుకునే సద్గుణం కలిగిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని చంద్రగిరి ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. తిరుపతి రూరల్ మండలం సాయినగర్ పంచాయతీలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ డీవీ రమణ ఆధ్వర్యంలో గ్రామస్తులు ప్రతి ఇంటా హారతి పట్టి ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి, తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి, సర్పంచ్ డీవీ రమణ, ప్రజాప్రతినిధులంతా కలసి చరిత్రలో నిలిచేలా సాయినగర్ పంచాయతీని అభివృద్ధి చేశారని చెవిరెడ్డి లక్ష్మి పేర్కొన్నారు. మోహిత్‌రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరూ సైనికులుగా పనిచేసి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. నగరాలకు ధీటుగా సాయినగర్ పంచాయతీ అభివృద్ధి జరిగిందని, ప్రధానంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం కల్పించినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీరాములురెడ్డి, వినోద్‌కుమార్, ఉపసర్పంచ్ సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటేద్దాం



లక్ష్మీపురం కాలనీలో ప్రచారం చేస్తున్న మాజీ సర్పంచ్ పెదమంగారి గుణశేఖర్‌రెడ్డి తదితరులు

తిరుపతి రూరల్: ఫ్యాను గుర్తుకు ఓటేసి యువ నాయకుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకుందామని వైఎస్ఆర్ సీపీ నాయకుడు, పెరుమాళ్లపల్లి మాజీ సర్పంచ్ గుణశేఖర్‌రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాత్రి ఆయన పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం కాలనీ, ఇందిరమ్మ కాలనీల్లో ప్రచారాన్ని హోరెత్తించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్తూ గడిచిన ఐదేళ్లలో జగనన్న అందించిన సంక్షేమంతోపాటు చెవిరెడ్డి కుటుంబం చేసిన మేలును ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. మొదటి సారిగా ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి వరుస సంఖ్య ఒకటిలో ఫ్యాను గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. లక్ష్మీపురం కాలనీ ప్రజలకు కరోనా కష్టకాలంలో అన్నీ అందించి, అండగా నిలిచిన చెవిరెడ్డి అన్న కుటుంబానికి అండగా ఉంటామని, మోహిత్‌రెడ్డికే అందరి మద్దతు అంటూ స్థానికులు తెలిపారు.

మతోన్మాద బీజేపీ నుంచి దేశాన్ని కాపాడుకుందాం



రోడ్ షో చేపడుతున్న సీపీఐ నేతలు

తిరుపతి కల్చరల్: అధికారం చేపట్టినప్పటి నుంచి మత ప్రాతిపదికన ప్రజలను రెచ్చగొడుతూ ప్రజల్లో అనైక్యత పెంపొందిస్తున్న మతోన్మాది బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించి దేశాన్ని కాపాడుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తెలిపారు. ఇండియా కూటమి తరఫున సీపీఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మురళిని గెలిపించాలని కోరుతూ తిరుపతిలో శనివారం రోడ్ షో నిర్వహించారు. బాలాజీ కాలనీ నుంచి పాత మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వరకు ఈ రోడ్ షో సాగింది. బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించి దేశాన్ని కాపాడుకోవాలని కోరారు.